भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

ICAR-Central Institute for Cotton Research, Nagpur

An ISO 9001:2015 Certified Organisation

## పత్తి సాగు-మూడవ వారపు సలహా, జూన్ 25, 2026 నుండి 01 జులై 2026 వరకు

## నేల ఆరోగ్యం, పోషణ, అలాగే చీడపీడలు మరియు తెగుళ్ల నిర్వహణపై సూచనలు

అధిక పత్తి దిగుబడులు సమతుల్యమైన నేల పోషకాలు, నీటి నిర్వహణ మరియు ముందుచూపుతో కూడిన, పర్యవేక్షణ ఆధారిత తెగుళ్లు, వ్యాధుల నివారణపై ఆధారపడి ఉంటాయి. సమగ్రమైన మరియు ఏకీకృత పంట నిర్వహణ ప్రణాళికను అమలు చేయడం ద్వారా పంట సరైన పెరుగుదలను, బలాన్ని పొందుతుంది, పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి మరియు పంటను తీవ్రమైన తెగుళ్లు, వ్యాధుల నష్టం నుండి కాపాడుతుంది.

**నేల ఆరోగ్యం మరియు పోషక యాజమాన్యం:**

- **స్థూల పోషకాలను వాడటం:** పంట మార్పిడి, సేంద్రియ సవరణలు మరియు కవర్ క్రాప్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, మరియు విత్తే ముందు చేసే నేల పరీక్ష ఆధారంగా హేతుబద్ధమైన రసాయన ఎరువులను ఉపయోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచండి.
- **సూక్ష్మ పోషకాలను అందచేయుట:** అవసరమైనప్పుడు పిచికారీల ద్వారా ద్వితీయ మరియు సూక్ష్మపోషకాల లోపాలను (జింక్, బోరాన్, మాంగనీస్ మరియు మెగ్నీషియం వంటివి) ముందుగానే పరిష్కరించండి.

**సమగ్ర తెగుళ్ల యాజమాన్యం**

- **ముందు జాగ్రత్త చెరియలు:** మొక్కల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి మరియు తెగుళ్ల ఉధృతిని తగ్గించడానికి, సరైన క్షేత్ర పరిశుభ్రతతో పాటు విత్తన మరియు నేల చికిత్సలుగా జీవన పురుగుమందులు మరియు జీవన ఎరువులను వాడటం వంటి సమగ్ర సాగు పద్ధతుల ద్వారా నేల మరియు ఆకుల ద్వారా వ్యాపించే వ్యాధికారక జీవులను అదుపు చేయాలి.
- **ఆకులపై వ్యాపించే తెగుళ్లను అదుపు చేయడం:** గాలిలో అధిక తేమ ఉన్న ప్రాంతాలలో పొలాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి, మరియు వ్యాధి వేగంగా అభివృద్ధి చెంది వ్యాప్తి చెందడానికి పర్యావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే, సిఫార్సు చేయబడిన శిలీంధ్రనాశకాలను ఉధృతిని బట్టి వాడాలి.

**సమగ్ర పురుగుల యాజమాన్యం**

- **క్షేత్ర పరిశీలన నిర్వహించండి:** కాయతొలుచు పురుగులతో పాటు, రసం పీల్చే పురుగులు (తామర, పేనుబంక, పచ్చ దోమ మరియు నల్లి ) పర్యవేక్షించడానికి వారానికి ఒకసారి క్షేత్ర పరిశీలన చేయండి.
- **లింగాకర్షక బట్టలు మరియు జీవ సంబంధిత పురుగుమందులను ఉపయోగించండి:** తల్లి రెక్కల పురుగుల ఉనికిని గమనించడానికి పొలం లో బుట్టలు పెట్టాలి, రెక్కల పురుగు గ్రుడ్డు పెట్టె సమయాన్ని గమనించాలి మరియు సేంద్రీయ, సహజ, లేదా మొక్కల ఆధారిత పురుగుమందులను వాడటానికి పంట మొదటి దశలోనే చూడాలి.
- **సహజ శత్రువులను సంరక్షించండి:** అన్ని రకాలా పురుగుమందులు బదులుగా ఎంపిక చేసిన పురుగుమందులను ఎంచుకోవడం ద్వారా అక్షింతల పురుగులు , లేస్‌వింగ్స్ మరియు బిగ్-ఐడ్ బగ్స్ వంటి ప్రయోజనకరమైన కీటకాలను కాపాడండి.
- **రసాయన పురుగుమందులను మితంగా వాడటం:** లేబుల్‌పై సిఫార్సు చేయబడిన రసాయన పురుగుమందులను చివరి ప్రయత్నంగా మాత్రమే ఉపయోగించండి; పురుగులు ఆర్థిక నష్ట పరిమితి స్థాయికు చేరినప్పుడు మాత్రమే వాటిని ఉపయోగించాలి.

भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

ICAR-Central Institute for Cotton Research, Nagpur

An ISO 9001:2015 Certified Organisation

# పత్తి సాగు-మూడవ వారపు సలహా, జూన్ 25, 2026 నుండి 01 జులై 2026 వరకు

| ఆంధ్ర ప్రదేశ్ | | గత వారంలో అసలైన వర్షపాతం (mm) | | | | | | | వచ్చే వారంలో వర్షపాతం అంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | జూన్ | | | | | | | జూన్/ జులై | | | | |
| | | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
|  | గుంటూరు | 0 | 4 | 7 | 0 | 0.1 | 0.6 | 0 | 3.4 | 2.4 | 1.6 | 5.2 | 5.1 |
| | ప్రకాశం | 0.9 | 9 | 6 | 0 | 0 | 0 | 0 | 1.8 | 1.3 | 1.2 | 1.9 | 1.4 |
| వర్షపాతం మొత్తం మరియు రంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాత వర్గం | | చాలా తక్కువ వర్షపాతం | | తేలికపాటి వర్షపాతం | | మోస్తరు వర్షపాతం | | | | భారీ వర్షపాతం | | అతి భారీ వర్షపాతం | |

**పంట పరిస్థితి:**

గుంటూరు మరియు నంద్యాల ప్రాంతం లో తగినంత వర్షపాతం నమోదు అయితే ప్రత్తి విత్తడం జరుగుతుంది

**సలహా:**

రైతులు లోతు దుక్కిలు దున్నుకోవాలి, దానివలన కోశస్థ దశలో ఉండే గులాబీ రంగు పురుగు మరియు కలుపు మొక్కలను నివారించవచ్చు. పొలం లో దిబ్బ ఎరువు వేసుకోవాలి. తక్కువ కాల పరిమితిగల విత్తనాలను ఎంచుకోవాలి. 80-100 mm వర్షపాతం నమోదు అయినప్పుడు విత్తనము వేస్కుకోవడం ద్వారా విత్తనం మొలకెత్తుకుపోయే సమస్య తగ్గించవచ్చు. ప్రత్తి విత్తిన 48 గంటలలోపు కలుపు నివారణకు పెండిమేథాలిన్ 38.7% CS ఎకరాకు 700ml మందును 200 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

**ICAR-Central Institute for Cotton Research, Nagpur**

An ISO 9001:2015 Certified Organisation

## పత్తి సాగు-మూడవ వారపు సలహా, జూన్ 25, 2026 నుండి 01 జులై 2026 వరకు

| తెలంగాణ | | గత వారంలో అసలైన వర్షపాతం (mm) | | | | | | | వచ్చే వారంలో వర్షపాతం అంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | జూన్ | | | | | | | జూన్/ జులై | | | | |
| | | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
|  | ఆదిలాబాద్ | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 58 | 7.9 | 4.6 | 4.2 | 12.4 | 6 |
| | వరంగల్ | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 5.7 | 3 | 6.6 | 6 | 10 |
| | ఖమ్మం | 0 | 16 | 0 | 0 | 0 | 0 | 5 | 13.2 | 1.8 | 4.6 | 6.8 | 10.2 |
| | కరీంనగర్ | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 7.5 | 6.9 | 2.6 | 7.4 | 4.5 | 8.3 |
| | మహబూబనగర్ | 0 | 0.6 | 0 | 0 | 16 | 0 | 13 | 1 | 0.6 | 6.1 | 2.8 | 1 |
| వర్షపాతం మొత్తం మరియు రంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాత వర్గం | | చాలా తక్కువ వర్షపాతం | | తేలికపాటి వర్షపాతం | | మోస్తరు వర్షపాతం | | | | భారీ వర్షపాతం | | అతి భారీ వర్షపాతం | |

**పంట పరిస్థితి**:

వరంగల్ ప్రాంతం లో నెతయారయి చేసి విత్తనం వేయడానికి సిద్ధంగా ఉంది. ప్రత్తి విత్తడం మొదలుపెట్టాలిసిఉంది

ఆదిలాబాద్ లో రైతులు దాదాపు 40 శాతం మంది పొడిలోనే జరిగింది. కలుపు నివారణకు మందు పిచకారి చేయడం జరిగింది.

**సలహా**:

వరంగల్ ప్రాంతం రైతులు ప్రతి రెండు నుండి మూడు సమ్రస్తాలకు పంట మార్పిడి చేయాలి. పొలం లో లోతు దుక్కులు చేయడంవలన మట్టిలో దాక్కున్నా పురుగు కోశస్థ దశలు, తెగుళ్లు మరియు కలుపు విత్తనాలు నాశనమవుతాయి. పొలం లో పశువుల ఎరువు వేసినట్లు అయితే మొక్క ఎదుగుదల దృడంగా ఉంటుంది. మధ్యకాలిక ప్రత్తి రకాలను ఎంపిక చేసుకోవాలి. 80 నుండి 100 mm వర్షపాతం నమోదులయితే ప్రత్తి విత్తనం వేసినట్లుఅయితే మొలక బాగా అవకాశం ఉంటుంది. రకం లేక హైబ్రిడ్ నెల అనుకూలతను బట్టి ఎంచుకోవాలి. ప్రత్తి విత్తిన 48 గంటలలోపు కలుపు నివారణకు పెండిమేథాలిన్ 38.7% CS ఎకరాకు 700ml పిచికారీ చేసుకోవాలి.

ఆదిలాబాద్ ప్రాంత రైతులు నల్ల రేగడి పొలాలలో 50 నుండి 60 mm వర్షపాతం నమోదులయితే ప్రత్తి విత్తనం వేసినట్లుఅయితే మొలక బాగా అవకాశం ఉంటుంది. ఎర్ర నెలలో 60 నుండి 75 mm వర్షపాతం నమోదులయితే ప్రత్తి విత్తనం వేసినట్లుఅయితే మొలక బాగా అవకాశం ఉంటుంది. పొడి నెలలలో విత్తనం వేసినతరువుత కలుపు మందు వాడకూడదు.